# దోమలు పెరగకుండా కుట్టకుండా చూసుకోవాలి



**దెందులూరు జూన్ 3 నవభూమి :**దోమలు మానవాళికి ప్రధాన శత్రువులుగా పరిణ మించయని, దోమల ద్వారా మలేరియా డెంగు తదితర అనారోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి "మలేరియా అంతం - మనతో" సాధ్యపడుతుందని,దోమల నిర్మూల ప్రజల సామాజిక బాధ్యతగా భావించాలని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పీఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదవేగి ఆశాడే కార్యక్రమంలో "మలేరియా వ్యతిరేక మాసొస్తవ" కార్యక్రమంలో భాగంగా మలేరియా అధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో జ్వరాలు ప్రభ లే అవకాశం ఉంది కాబట్టి జ్వరం వస్తే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యునిచే పరీక్షించుకుని వైద్య చికిత్స పొందాలని మలేరియా కారకదోమ మంచి నీటిలో పెరిగి మన గృహాల్లో ఉండి మన రక్తాన్ని తాగి మనకే ప్రమాదకరమైన, ప్రాణా%శీ%తకమైన డెంగు, మలేరియా,చికెన్ గునియా, మెదడవాపు మొదలు అంటు వ్యాధులు వ్యాప్తి చేసే దోమలు మనకు నిజమైన శత్రువులు అని, దోమలు పెరిగే స్థలాలైనా నీటి నిల్వ ప్రాంతాలు డ్రమ్ములు, మూతలు లేని నూతులు, టైర్లు,పగిలిపోయిన వస్తువులు, కొబ్బరి బొండాలు,సంపులు, రుబ్బురోలు, ఎయిర్ కూలర్స్,ఫ్రిజ్ వెనుక బాక్సు మొదలగు స్థలాలలో దోమలు పె రుగుతాయి కాబట్టి ప్రజలందరూ వారానికి ఒకటి లేక రెండుసార్లు నీటి నిలువ ప్రాంతాల్లో క్లీన్ చేసుకోవాలని పనికిరాని వస్తువులు విసర్జించాలని సాయంత్రం సమయంలో కిటికీలు, దోమతెరలు, మస్కిటో కాయిల్స్, వాడాలని దోమల వ్యాప్తిలో అరికట్టుట్లో ప్రజలు సహకరించాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో పెదవేగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారుల డాక్టర్ భార్గవి అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రోజ్ మేరీ మంగమ్మ ,హెల్త్ సూపర్వైజర్స్ రమేష్, యామిని,సుజాత, హెల్త్ అసిస్టెంట్స్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

**పెద్ది బోయిన శివప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్**




**దెందులూరు జూన్ 3 నవభూమి :**ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాదవ సంఘం ముద్దుబిడ్డపెద్దిబోయిన శివప్రసాద్ ఏలూరు జిల్లా ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఏలూరు చలసాని గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు బొకేనా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి ) , ఏలూరు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుతో కలిసి హాజరై అభినందనలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కోబ్ చైర్మన్, ఏలూరు డిసిసిబి చైర్మన్ మరియు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మాజీ మంత్రి మరడాని రంగారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మావుళ్ళపల్లి పార్థసారథి, పూజారి నిరంజన్, దెందులూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన టిడిపి కోకన్వీనర్



**ఆత్మకూరు-నవభూమి జూన్ 3:**ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని అనుమసముద్రంపేట మండలంలో చవట భీమవరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆ గ్రామ టిడిపి నాయకులు పార్టీ కో కన్వీనర్ పోలవరపు రాంబాబు మంగళవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కష్టపడి పని చేస్తున్న కూలీలను ఆయన మెచ్చుకున్నారు. చౌట భీమవరం గ్రామపంచాయతీ లో పనులను చేయిస్తూ కూలీలకు జీవన భృతి ప్రభుత్వపరంగా కల్పిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ మాల్యాద్రి నీ ఆయన అభినందించారు. రైతులకు గ్రామ ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేయించడం అభినందనీయమన్నారు. ఇదేవిధంగా గ్రామాల ప్రజలతో అవసరమైన అన్ని పనులను చేయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న టిడిపి యువ నాయకులు దామెర అనిల్ కుమార్, సర్పంచ్ లక్ష్మీనరసయ్య తదితర నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## హనుమాన్ జంక్షన్‌లో స్వామి వారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ





**దెందులూరు జూన్ 23 నవభూమి :**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, భారతదేశ రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన పాక వెంకట సత్యనారాయణ దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన వీడు లోని హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ అభయ ఆంజనేయ దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం ఈవో పితాని తారకేశ్వరరావు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఫోటోలు రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణకు అందజేశారు. ఆయనతోపాటు పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, బిజెపి సీనియర్ నాయకులు మందూరి బుజ్జి గోపాల్ తో పాటు పలువురు బిజెపి నాయకులు ఉన్నారు.

## కోసిగిలో టిబి ముక్త భారత్



**కోసిగి జూన్ 3 (నవభూమి):** మండల కేంద్రమైన కోసిగిలోని కోసిగి 1 సచివాలయం నందు మంగళవారం టిబి ముక్తభారత్ అభియాన్ టీబి క్యాంపెయిన్ ఇంటెన్సిఫైడ్ టీబి కార్యక్రమం భాగంగా, క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి డాక్టర్ మనోజ్ కుమార్ సార్, డాక్టర్ అభిరుప సారు, సామాజిక ఆరోగ్య అధికారినీ ఈశ్వరమ్మ గారు, ఆరోగ్య విస్తరణ అధికారులు ఎల్లప్ప ,శ్రీనివాసులు, సూపర్వైజర్ జయమ్మ, రాముడు %ఎశ్రీప్తజూ% యామిని, మగ ఆరోగ్య కార్యకర్త మల్లికార్జున, 104 సిబ్బంది, ఆశలు మరియు గ్రామ ప్రజలు అందరూ హాజరైనరు. వైదాధికారి మాట్లాడుతూ టీబీ నయమవుతుంది , సక్రమంగా మందులువాడితే, క్షయ వ్యాధి నయమవుతుంది. క్షయ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన చేయడం జరిగింది.

### ఆరోగ్యమే మహా భాగ్యం..

# సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం

◆ మైపాడు బీచ్‌లో యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్ ◆ యోగేంద్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్,ఎమ్మెల్యే,ప్రజాప్రతినిధులు





**నెల్లూరు, జూన్ 3,(నవభూమి):**దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ భాగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. నెల్లూరు జిల్లాలోని ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో 2000మందికి పైగా పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మైపాడు సముద్ర తీరంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్ లో ఆయుష్,యోగా మిత్ర మండలికి చెందిన యోగా గురువులు వేలాదిగా విచ్చేసి సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగాసనాలు వేయించారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం యోగ తోనే సాధ్యమన్నారు. నేటి నుండి ప్రారంభమయ్యే గ్రామ, వార్డు స్థాయిల యోగ శిక్షణ లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి యోగ మాత్రమే సమాధానమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. వాకింగ్ చేయలేని వారు ఇంట్లోనే వుంటూ యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడు కోవచ్చని సూచించారు. యోగాంధ్ర ద్వారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సంకల్పం సాకారం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. యోగాంధ్ర లాంటి ఈవెంట్ల సందర్భాలలో మొక్కుబడిగా కాకుండా ప్రతి నిరంతర యోగ సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. జిల్లాలో 8 లక్షలకు పైగా యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్టర్ కావడం ప్రజలలో ఆరోగ్యం పట్ల పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమన్నారు. యోగాంధ్ర లాంటి ప్రజాహిత కార్యక్రమాల గురించి సచివాలయాల పరిధిలో గ్రామ నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ అనూష,జిల్లా పర్యాటక శాఖా అధికారి ఉషశ్రీ, టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, ఇందుకూరుపేట,బుచ్చి రూరల్,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్,గుత్తా శ్రీనివాసరావు,టిడిపి నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి,జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా మండల టిడిపి అధ్యక్షుడు

## మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు జన్మదిన వేడుకలు





**దెందులూరు జూన్ 3 నవభూమి :**తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గం ఫైర్ బ్రాండ్ దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , గోపన్నపాలెం గ్రామం మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు జన్మదిన వేడుకలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కనుల పండుగ గా జరిగాయి. ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీనువాసరావు,మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జు గారపాటి కొండయ్య చౌదరి బొడ్డేటి మోహన్ బాబు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్, గాలాయగూడెం గ్రామ టిడిపి అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు, పూజారి రాజశేఖర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానందరాజు, నాయి బ్రాహ్మణ సాధికారగా సమితి దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ, వెన్నమనేని రాజా, నున్న లక్ష్మణ్ తో పాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబుకు బొకేను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉంద్రాజవరంలో యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ ఎర్నేటిపండు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు భారీ కేక్ కట్ చేసి మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు కు జన్మదిన శుభాకాంక్షలు ఉంద్రాజవరం తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీ లలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# యోగాతో ఒత్తిడి దూరం

**అనంతపురం జూన్ 03 నవభూమి**

యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి తెలిపారు. మంగళవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. లిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 700 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. లిఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు ఫిరోజ్, నరసింహారావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, డి సి ఓ అరుణకుమారి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వివేకానంద యోగ కేంద్రం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. రామ్ కుమార్, డా. లాల్య నాయక్, డా. భాస్కర్, వివేకానంద ఆర్ట్స్ కాలేజీ యోగ కేంద్రం యోగ మాస్టర్ వై ఆంజనేయులు, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి



# పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**దెందులూరు జూన్ 3 నవభూమి :**ఏలూరు జిల్లా, దెందులూరు మండలంలోని పోతునూరు గ్రామంలోలి త్రైత సిద్ధాంత -ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో లిత్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారంలి జరిగింది..భగవద్గీత లోని పురుషోత్తమ ప్రాప్తి యోగం అధ్యాయం నందు 16 వ శ్లోకము లో క్షర పురుషుడు అని జీవాత్మ గురించి, అక్షర పురుషుడు అని ఆత్మ గురించి, 17 వ శ్లోకం లో పురుషోత్తముడు అని పరమాత్మ గురించి చెప్పారు... అంటే జీవాత్మ, ఆత్మ, పరమాత్మ, అనే మూడు ఆత్మలు ఆధ్యాత్మికం లో ముఖ్యమైనవి అని అర్థం...... దీని ఆధారంగా నే లిత్రైత సిద్ధాంత భగవద్గీతలి ను గురువు గారైన లిశ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామిలి వారు వ్రాశారు... ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదన చేసి శాస్త్ర బద్దత తో కూడిన జ్ఞానం ను అందించారు...మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుంది., అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమం లో లిత్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షులు, సభ్యుల అరుణ్ కుమార్ గారులి కోటేశ్వరరావు, అశోక్ , శ్రీకాంత్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## షిరిడిలో ఘనంగా మండల టిడిపి అధ్యక్షుడు మిల్లు బాబు జన్మదిన వేడుకలు



**దెందులూరు జూన్ 3 నవభూమి :**దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ ఫైర్ బ్రాండ్, దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గోపన్న పాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు మాగంటి అభిమాన సంఘం నాయకులు ఆధ్వర్యంలో షిరిడీలో అంగరంగ వైభవంగా జరిగాయి. మాగంటి యువసేన దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు బొర్రా చందు, సాగునీటి వినియోగదారుల సంఘం గోపన్న పాలెం అధ్యక్షులు చమ్మలమూడి రాము, గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ యువ నేత పూజారి రాజశేఖర్, బజారు గణేషు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు, టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ, ఏనుగు కేబుల్ శీను, గోపన్నపాలెం గ్రామం మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు, తోట రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కొలంటీ దుర్గ భవాని ప్రసాద్, పూజారి దుర్గారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మద్దా దయానందరాజు , తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మిల్లు బాబు యువసేన నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాగంటి నారాయణ ప్రసాద్ కు పలువురు నాయకులు కార్యకర్తలు మిల్లు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రాజుపేట కాలనీ సమస్యలు మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లిన టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్

**ఏ మంత్రి ఆదేశాలతో ఐటీడీఏ పీఓ అపూర్వ భరత్ రాజుపేట కాలనీలో పర్యటన**





**ఎటపాక-నవభూమి :**అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం రాజుపేట కాలనీలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ ఇటీవల జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి , జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా , మంత్రి ఆదేశాలతో చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ , ఆయా శాఖల అధికారులతో కలిసి మంగళవారం రాజుపేట కాలనీలో కాలినడకన తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మువ్వ శ్రీనివాస్ రాజుపేట కాలనీలో ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న తెలంగాణ - ఆంధ్ర సరిహద్దు విద్యుత్ సమస్య , రహదారులు , త్రాగునీటి సమస్యలను పిఓ దృష్టికి తీసుకెళ్లగా ఆయా శాఖల అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. త్వరితగతిన ఆయా సమస్యల పట్ల పరిష్కారం చూపుతామని పిఓ తెలియజేశారు. దాంతో రాజుపేట కాలనీ ప్రజలు , నాయకులు మువ్వ శ్రీనివాస్ ఐటిడిఏ పిఓ అపూర్వ భరత్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కాక కామేశ్వరి , తహసిల్దార్ కారం సుబ్బారావు , ఎంపీడీవో ప్రేమ్ సాగర్ , ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , పంచాయతీరాజ్ ఏఈ ఎర్రయ్య , ఎలక్ట్రికల్ జేఈ పరశురాం, లైన్ మెన్ శంకర్ , మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ , పసుపులేటి రాంబాబు , కోడి కాంతారావు , సుకోరాం , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబర్లీ రైతులకు ఊరట..జూన్ రెండో వారం నుండి కొనుగోలు ప్రారంభం

**వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్‌తో ఏలూరి భేటీ**



**అమరావతి, పర్చూరు, జూన్ జూన్ 3 (నవభూమి):**పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు జూన్ రెండో వారంలో శ్రీకారం చుట్టనుంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు జరగనుండగా, మంగళవారం వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్‌తో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సమావేశమయ్యారు. రైతుల సమస్యలను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా ఫోన్లో సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతులు స్వచ్ఛందంగా పంట మార్పిడి వైపు మొగ్గు చూపుతుండగా, ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం ఇవ్వనుంది. విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని కూడా నిర్ణయించింది. కంపెనీల స్పందన లేకపోవడంతో ప్రభుత్వం స్వయంగా కొనుగోలుకు రంగంలోకి దిగింది. టుబాకో బోర్డు మాజీ అధికారులు, నిపుణుల సాయంతో మానిటరింగ్ నిర్వహించనుంది. భవిష్యత్తులో ఒప్పంద వ్యవస్థ లేకుండా పంట సాగు చేయనందున, రైతుల భాగస్వామ్యంతో కమిటీల ఏర్పాటు మరియుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించనుంది. ఈ నిర్ణయాల ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
బుధవారం
04,జూన్ 2025



తిరుమల-నవభూమి :శ్రీవారి పంచ బేరాలలో ఒకటైన భోగ శ్రీనివాసమూర్తిని తిరుమల శ్రీవారి ఆలయంలో పల్లవరాణి సామవై ప్రతిష్ఠించిన దినాన్ని

## ప్రత్యేక సహస్ర కలశాభిషేకం

పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక సహస్రకలశాభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాసమూర్తి, విష్వక్సేనుడిని వేంచేపు చేశారు. శ్రీవారి మూలమూర్తి ముందున్న గరుడాళ్వార్ సన్నిధిలో భోగ శ్రీనివాసమూర్తిని, ఆయనకు అభిముఖంగా విష్వక్సేనుడిని ఆశీనులు చేశారు. తర్వాత శ్రీవారి మూలమూర్తిని భోగశ్రీనివాసమూర్తికి కలుపుతూ దారం కట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాసమూర్తికి నిర్వహించే భిషేకాధి క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేదపండితులు వేద పారాయణం చేయగా, అర్చకస్వాములు ఏకాంతంగా ప్రత్యేక సహస్రకలశాభిషేకం నిర్వహించారు. కాగా, పల్లవరాణి సామవై పెరుందేవి క్రీ.శ 614లో జ్యేష్ఠ మాసంలో 18 అంగుళాల పొడవు కలిగిన వెండి భోగశ్రీనివాసమూర్తి విగ్రహాన్ని శ్రీవారి ఆలయానికి కానుకగా ఇచ్చారు. విమాన వేంకటేశ్వరుని విగ్రహం కింద భాగంలోని గోడపై ఈ శాసనం కనిపిస్తుంది. ఈ కలశాభిషేకంలో జీయర్ స్వాములు, చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు పాక వెంకట సత్యనారాయణకు శుభాకాంక్షలు

### తెలిపిన రాష్ట్ర గౌడ సంఘం ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్



**దెందులూరు జూన్ 3 నవభూమి** :గౌడ్ సంఘం నాయకులు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడుఇటీవల రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన మన గౌడ బిడ్డ లిశ్రీ పాక వెంకట సత్యనారాయణ కు శుభాకాంక్షలు తెలుపుతున్నానని రాష్ట్ర గౌడ సంఘం ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్ అన్నారు.ఏలూరు జిల్లా విచ్చేస్తున్న సందర్భంగా, ఏలూరు జిల్లాలో మన గౌడ సంఘీయుల ఆధ్వర్యంలో, హనుమాన్ జంక్షన్ వద్ద స్వాగతం పలికి అక్కడి నుండి ర్యాలీగా భీమవరం వరకు వెళ్లారు. రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాక వెంకట సత్యనారాయణ కు బొకే ను అందజేసిన చలమోలు అశోక్ గౌడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాష్ట్ర గౌడ సంఘం శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు అందరిపై అభయాంజనేయ స్వామి ఆశీస్సులు

### తాండ్ర సాంబశివరావు



**బాపట్ల-నవభూమి** : అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలు అందరి పై మెండుగా ఉంటాయి అని .రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.కర్లపాలెం మండలం పాతనందాయ పాలెం గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు, పాతనందాయ పాలెం గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకమైన పూజలు నిర్వహించి, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర వెంట ఆ గ్రామ పెద్ద , ఆక్వా పారిశ్రామికవేత్త అక్కల రమణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు మట్కా బీటర్ల అరెస్ట్..




**కోసిగి.జూన్3 (నవభూమి)**:రాబడిన సమాచారం మేరకు కోసిగి గ్రామంలో జంపాపురం రోడ్డులో వందగల్లు గ్రామానికి చెందిన నూకయ్య మరియు కోసిగి గ్రామానికి చెందిన పులి యేసు రాజు అను వ్యక్తులు కర్ణాటక మద్యం అక్రమంగా తక్కువ రేటుకు తీసుకుని వచ్చి గ్రామంలో ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ మరియు మట్కా చీటీలు రాస్తూ ప్రజలను మోసం చేస్తూన్నా మట్కా బిటర్లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై హనుమంత రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి 2750 రూపాయలు నగదు మరియు 216 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## చిన్నగంజాం సముద్రతీర అభివృద్ధికి గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్, షిప్ మేకింగ్ యూనిట్ ప్రతిపాదన

### మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**అమరావతి, పర్చూరు, జూన్ 3 (నవభూమి)** :చిన్నగంజాం సముద్రతీర అభివృద్ధికి గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ మరియు షిప్ మేకింగ్ యూనిట్ నిర్మించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. ఈ మేరకు మంత్రి వద్ద ప్రత్యేకంగా సమావేశమైన ఎమ్మెల్యే, ఈ ప్రతిపాదనలపై వినతిపత్రాన్ని అందజేశారు.పోర్టుల నిర్మాణంపై త్వరలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించాలని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. చిన్నగంజాం ప్రాంతం భౌగోళికంగా పోర్ట్ నిర్మాణానికి అనువుగా ఉండటంతోపాటు, లాజిస్టిక్స్ మరియు షిప్ మానుఫాక్చరింగ్‌కు అధిక అవకాశాలు కలిగి ఉందని ఆయన వివరించారు.ఈ యూనిట్ ఏర్పాటు ద్వారా స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గణనీయంగా తోడ్పడుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో సాధ్యాసాధ్యాలపై అధ్యయనం నిర్వహించి నివేదికను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రముఖ షిప్ మేకింగ్ కంపెనీలు ఈ ప్రాంతంలో ఆసక్తి చూపుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర స్థాయిలో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భరోసా ఇచ్చారు.అదేవిధంగా, కుంకలమర్రు-కారంచేడు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, పలు ప్రధాన రహదారుల మరమ్మత్తులకు అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు కూడా పాల్గొన్నారు.



### 5వ తేదీ నుండి మసుల బీచ్ ఉత్సవాలను

# అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు

**మచిలీపట్నం-నవభూమి జూన్ 3**:-5వ తేదీ నుండి మసుల బీచ్ ఉత్సవాలను అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.మంగళవారం మధ్యాహ్నం మంత్రివర్యులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, స్థానిక ప్రముఖులతో కలిసి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ ను సందర్శించారు. సముద్ర తీరాన మంత్రివర్యులు ఆర్టీసీ చైర్మన్ తో కలిసి గుర్రపు స్వారి చేశాక సముద్రంలో పడవ నడిపి అందరిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు 4 రోజుల పాటు మసుల ఫెస్ట్ పేరుతో మంగినపూడి బీచ్ ఉత్సవాలను అత్యంత వైభవ వేదంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ ఉత్సవాలతో ప్రారంభమై మంగినపూడి బీచ్ ఎంతో అభివృద్ధి చెంది ప్రముఖ పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోనందన్నారు.పర్యాటకులు సముద్ర తీరానికి విచ్చేసి కొంత సమయం కాలక్షేపంగా గడిపి వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో 980 కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం ఉందని, రాష్ట్రంలోని అన్ని బీచ్లలో కన్నా మంగినపూడి బీచ్ ఎంతో సురక్షితమైనదని పర్యావరణ పరంగా కూడా చాలా ఆహ్లాదకరంగా ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి బీచ్ టూరిజాన్ని, టెంపుల్ టూరి జాన్ని , కల్చరల్ టూరిజాన్ని పెంపొందించేందుకు అన్ని విధాల ఆలోచిస్తున్నారన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగానే ఈ బీచ్ లో అనేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.2018 లోనే 10 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఈ బీచ్ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచామన్నారు.ఆ తదుపరి వచ్చిన ప్రభుత్వ హాయంలో బీచ్ నిర్లక్ష్యానికి గురైందన్నారు.బీచ్ లో తిరిగి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి ప్రత్యేక దృష్టిసారించామన్నారు.ఇందులో భాగంగానే మసుల బీచ్ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడలను కూడా ఇక్కడ నిర్వహిస్తున్నామన్నారు. బీచ్ కబడ్డీ, కయా కింగ్, వాలీబాల్ వంటి పోటీలలో 29 రాష్ట్రాల నుంచి స్త్రీ పురుష క్రీడాకారులు



పాల్గొంటున్నారన్నారు. పిల్లల వినోదం కోసం కొలంబస్, జెయింట్ వీల్ , బ్రేక్ డాన్స్ వంటి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సాహస క్రీడల్లో భాగంగా హెలి రైడింగు, ప్యారా గ్లైడింగ్ బోటింగు వంటి ఏర్పాట్లు కూడా చేస్తున్నామన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని కొండపల్లి ఏటికొప్పాక బొమ్మలు, కలంకారి, వంటి వస్తువులు, దుస్తులతో పాటు దేశంలోని ప్రముఖ ప్రాంతాల వస్తువుల ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.దేశంలోని పలు ప్రాంతాల ఆహారపు అలవాట్లకు తగ్గట్టుగా వివిధ రకాల రుచులతో వంటకాలను 7 జోన్లుగా విభజించి ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇవిగాక వివిధ రకాల చేపలు, తాబేలు, శంఖము, ఆక్టోపస్ తదితర సముద్ర జీవుల ఆకృతులతో ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.అంతేకాకుండా 80 అడుగుల



అమరావతి ఐకానిక్ నిర్మాణం అసెంబ్లీ టవర్ ను, 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 2018లో బీచ్ ఉత్సవాలను నిర్వహించినప్పుడు రాకపోకులకు కొంత ఇబ్బంది కలిగిందని ఈసారి అలా కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు సంయుక్తంగా అంచనా వేస్తూ పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నారన్నారు.రాష్ట్రం నుండే కాకుండా దేశంలోనీ నలుమూల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పర్యాటకులు పాల్గొనేందుకు వచ్చే అవకాశం ఉందన్నారు.సముద్రంలో పర్యాటకులకు ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. బీచ్ ఉత్సవాల ప్రోమోలో భాగంగా భైరవం చిత్రం యూనిట్ హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్ దర్శకులు విజయ్ కనకమేడల, నిర్మాత శ్రీధర్ తదితరులు విచ్చేసి ఉత్సవాల విజయవంతం కోరుతూ మచిలీపట్నం నగరంలో 2కె రన్ లో పాల్గొన్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంగినపూడి బీచ్ తొలిమెట్టుగా భావించి ప్రజలందరూ ఇక్కడికి విచ్చేసి ఆహ్లాదకర వాతావరణంలో వివిధ రకాల వంటకాల రుచులను



ఆస్వాదించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గతంలో 2018లో మంగినపూడి బీచ్ ఉత్సవాలను నిర్వహించామని ఆ సమయంలో 10 లక్షల మంది పర్యాటకులు ఉత్సవాలకు వచ్చారన్నారు. ఈసారి అంతకుమించి ప్రజలు పాల్గొనే అవకాశం ఉందన్నారు.గత నెల రోజులుగా మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఉత్సవాలపై సమీక్షిస్తూ మచిలీపట్నం పూర్వవైభవాన్ని చాటి చెప్పే విధంగా ఉత్సవాలను నిర్వహించాలని ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మంగినపూడి బీచ్ ఎంతో పురాతనమైన బీచ్ అని ఇక్కడ నూతనంగా బందరు ఓడరేవు, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరుగుతున్నాయన్నారు. పురాతన పాండురంగ స్వామి ఆలయం వెలసి ఉందన్నారు.మచిలీపట్నం రోల్డ్ గోల్డ్, కలంకారి వస్తువులు దుస్తులు దేశవ్యాప్తంగా మంచి ప్రాచుర్యం పొందాయన్నారు. నాలుగు రోజులు పాటు జరుగుతున్న మంగినపూడి బీచ్ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని సరదాగా గడపాలన్నారు.దేశంలోనే నంబర్ వన్ బీచ్ గా తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.బందరు ఓడరేవుకు అనుబంధంగా అనేక పరిశ్రమలు రాబోతున్నాయని తద్వారా నిరుద్యోగ యువతకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు.ప్రస్తుతం మచిలీపట్నంలో 2 లక్షల జనాభా ఉన్నారని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెంది 20 లక్షల జనాభా కు చేరుకునే అవకాశం ఉందన్నారు.ఈ బీచ్ ఉత్సవాల ద్వారా రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మచిలీపట్నం ఖ్యాతిని చాటి చెప్పేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ పర్యటనలో మంత్రి, ఆర్టీసీ చైర్మన్ వెంట మెప్మా పీడీ ఉత్సవాల సంపూర్ణ పర్యవేక్షణ అధికారి సాయిబాబు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, తహసీల్దారు హరినాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రె పాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖులు బండి రామకృష్ణ, మార్కెటింగ్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు గోపు సత్యనారాయణ, కుంచె దుర్గాప్రసాద్,రొండి కృష్ణ తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

### పెదపాడు శాఖా గ్రంథాలయంలో

# ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం



**దెందులూరు జూన్ 3 నవభూమి** :పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనినారు.రిసోర్స్ పర్సన్ స్థానిక శ్రీకృష్ణ గురు కులం ఇంగ్లీష్ మీడియం స్కూల్ మాస్టారు శ్రీ శేటికం వెంకటేశ్వరరావు"రోదసీ: యాత్రలు"గురించి విపులముగా తెలియపరచి, మనకు కనిపించే నీలాకాశం, తెల్లటి మేఘ వీచికలు,నల్లటి మేఘాలు, వెలుగులు విరజిమ్మే సూర్యుడు,వెన్నెల కొలువు చందమామ, రంగురంగుల నక్షత్రాలు-ఇవన్నీ ఎంతో దూరంలో ఉంటాయి?అంటే మన వూహలకు ,లెక్కలకు అందని అనంతదూరం విస్తరించి,కంటికి దగ్గరగా ఉన్నట్లు భ్రమ కలిగిస్తున్నాయి.దీనినే అంతరిక్షం అని,రోదసి అనీ వ్యోమం అని,విశాల విశ్వం అని అంటారు.సైన్స్, సాంకేతిక పరిశోధనలు వృద్ధి చెంది,అనేక అంశాలు, రహస్యాలు వెల్లడి కావడంతో మనిషి రోదసి యాత్ర చేయాలని కలలు కన్నాడు.ఆ పరిశోధనలు పరికరాలు ఫలితంగా 1957 అక్టోబర్ 4న సోవియట్ రష్యా స్పుత్నిక్ ను ప్రయోగించి ఆధునిక రోదసి శకానికి నాంది పలికింది. 1958లో అమెరికావారు రోదసి పోటీలో ప్రవేశించారు.1969లో అపోలో- 11 ద్వారా మనిషిని అమెరికా చంద్రమండల యాత్ర చేయించింది.దీనినే"రోదసి యాత్ర"అంటున్నాము. రోదసి యాత్ర చేసే వారిని అంతరిక్ష యాత్రీకులు, రోదసీ యాత్రికులు, వ్యోమగాములు అని అంటారు.వీరు రాకెట్ల ద్వారా ఈ యాత్రలు చేస్తుంటారు అని తెలియజేశారు. అనంతరం శ్రీ నారంశెట్టి ఉమామహేశ్వరరావు రచించిన"తెలివైనవాడు" అనే పుస్తకం నుండి "దిద్దుకున్న పొరపాటు"అనే నీతి కథను బోధించి విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. తర్వాత విద్యార్థిని విద్యార్థులకు "స్వర్ణ ఆంధ్ర-20 47"అనే అంశంపై" వ్యాసరచన" నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమమునకు 21 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గుపోగు జాన్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది. పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టడం జరిగినదని తెలియజేశారు.

# విద్యుత్ కోతలతో ప్రజలు కష్టపడితే సహించను

- ◆ గ్రామాల్లో కోతలు,విద్యుత్ లైన్ల సమస్యలపై అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే...అధికారుల సమాధానాలపై అసంతృప్తి
- ◆ ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగులను గౌరవిస్తా.... ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించను : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ-నవభూమి జూన్03**: విద్యుత్ కోతలతో ప్రజలు కష్టపడితే సహించేది లేదని,సమస్యల పరిష్కారం పై విద్యుత్ అధికారులు దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఉదయం సమావేశం అయ్యారు. గ్రామాల్లో విద్యుత్ కోతలు,టిడ్కో కాలనీలో విద్యుత్ సమస్యలు, నియోజకవర్గంలోని సమస్యలపై అంశాల వారీగా అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. అధికారులు ఇచ్చిన వివరణపై ఎమ్మెల్యే రాము అసంతృప్తి వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో నియోజకవర్గంలో విద్యుత్ శాఖ పనితీరు అధ్వాన్నంగా ఉందని , ఇకనుంచైనా తీరు మార్చుకోవాలని సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. నిర్లక్ష్యం విడకుంటే సమస్యల పరిష్కారం కోసంపై స్థాయికి వెళతానని సమావేశంలో ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై శాఖ పరంగా సమావేశం నిర్వహించి..... పూర్తిస్థాయి నివేదిక, సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రమైన ప్రణాళికతో రావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... గుడివాడ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని,సమావేశంలో అధికారులకు స్పష్టమైన సూచనలు చేసామన్నారు.అధికారులు ఇచ్చిన నివేదికల అనంతరం సమస్యల పరిష్కారానికి ఎక్కడి వరకైనా వెళ్లి నిధులు సాధించుకొస్తానన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా సక్రమంగా విద్యుత్ సరఫరా, గ్రామాల్లో విద్యుత్తు లైన్ల సమస్యలు, టిడ్కో కాలనీలో విద్యుత్ లైట్ల సమస్యల పరిష్కారం పై ప్రత్యేకంగా దృష్టిపెట్టామన్నారు.చంద్రబాబు పాలన అంటే సమస్యలు లేకుండా విద్యుత్ సరఫరా అవుతుందనే పేరు ఉండేదని కానీ నియోజకవర్గంలో..... విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న విద్యుత్ వర్కుల పనులన్నీ వేగవంతంగ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క ఉద్యోగిని తాను గౌరవిస్తానని... కానీ ప్రజలకు జరిగే ఇబ్బందులపై మాత్రమే తాను అధికారులను ప్రశ్నిస్తున్నానని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. అధికారులు, ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, ఐలా చైర్మన్ లింగప్రసాద్, విద్యుత్ శాఖ ఈ.ఈ.జీవి శ్రీనివాసరావు, ఏడీఈలు కే.వర్మ, పి. కిరణ్ బాబు,ఏ.ఈలు సూర్యప్రకాష్, బ్రహ్మానందం, విద్యుత్ శాఖ ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డిదే

### కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా




**అనంతపురం జూన్ 03 నవభూమి** : వెన్నుపోటు, గొడ్డలి పోటుల పేటెంట్ జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులకే దక్కుతుందని అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్ తెలిపారు. వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని గౌస్ మొద్దిన్ మండిపడ్డారు. నేడు గౌస్ మొద్దిన్ తన కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వెన్నుపోటు దినోత్సవం పేరుతో జూన్ 4వ తేదీన వైసీపీ నాయకులు చేస్తున్న కార్యక్రమాలపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా గౌస్ మోద్దిన్ మాట్లాడుతూ ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. సరిగ్గా ఏడాది క్రితం రాష్ట్రంలో రాక్షసపాలనకు ఎండ్ కార్డ్ పడిందని గౌస్ మొద్దిన్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించి, వేయించుకు తిన్న నేతలకు ఓటర్లు బుద్ధి చెప్పారన్నారు. వెన్నుపోటు దినం అంటూ రాజకీయాలు చేయటం సరికాదన్నారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4 తేదీని వైఎస్సార్సీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. అల్లరి మూకలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 70 శాతం హామీల అమలు చేసిందన్నారు. అదే జగన్ తన ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ప్రజలకు ఎగనామం పెట్టిందన్నారు. వైసిపి కుంభకోణాల దృష్టి మలించడానికి జగన్ ముఠా కొత్త గ్రామాలకు తెరలేపిందని గౌస్ మోద్దిన్ తెలిపారు.

## జగన్ పాలనలో ఐదేళ్లు.. ప్రజలకు నరకం:

### జగన్ కుటుంబ వ్యవస్థను వెన్నుపోటు పొడిచారు

### ఎమ్మెల్యే ఏలూరి సంచలన వ్యాఖ్యలు



**పర్చూరు, జూన్ 3 (నవభూమి)**వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలన ప్రజలకు నరకాన్ని చూపిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర విమర్శలు చేశారు. "వెన్నుపోటు, గొడ్డలివేటు జగన్‌కు పేటెంట్" అంటూ వ్యాఖ్యానించిన ఆయన, జగన్ మాఫియా, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ధర్నాల డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు.జగన్ తన బాబాయ్‌పై గొడ్డలివేటు జరిపి హత్య చేసిన విషయం అందరికీ తెలిసినదేనని, రాజకీయాలలో వెన్నుపోటు కుట్రలకు జగన్ సిద్ధహస్తుడని మండిపడ్డారు. గంజాయి ముఠాను పరామర్శించేందుకు జగన్ తెనాలికి వెళ్లినదాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.మరోవైపు, టీడీపీ ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 70 శాతం హామీలను అమలు చేసిందని, రూ.4 వేలు పెంచిన పింఛన్లు, డీఎస్సీ నోటిఫికేషన్, ఉచిత సిలిండర్లు, రోడ్ల మరమ్మతులు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసినట్లు వివరించారు.జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో 85 శాతం హామీలను విస్మరించిందని, మద్యం నిషేధం, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నిధుల దారి మళ్లింపు, అభివృద్ధికి ఆటంకం వంటి అంశాల్లో విఫలమైందని ఆరోపించారు. జగన్ ముఠా దుష్ప్రచారాలను త్రిప్పికొట్టి ప్రజలు నిజమైన అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.

# కొవ్వలిలో ఘనంగా మండల టిడిపి అధ్యక్షుడు మిల్లు బాబు జన్మదిన వేడుకలు

**దెందులూరు జూన్ 3 నవ భూమి :**దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు జన్మదిన వేడుకలు కొవ్వలి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాతి చిన్నారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెలమాటి మోహనకృష్ణ, దెందులూరు మాజీ ఎంపీపీ పప్పుల సుశీల, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూర్వ గ్రామ అధ్యక్షులు కసుకుర్తి రామకృష్ణ,బి రాజ్ కుమార్పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ ను ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉంచి మిల్లు బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ నాగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బలుసు శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది వెద్దుళ్ల రాంబాబు,సాగు నీటి సంఘం అధ్యక్షులు నేరుసు వెంకటరమణ, రాజకుమార్, టిడీపి కోదురి బాబి, నవీన్ ,వీర్ల శ్రీనివాస్, నాగరాజు, రాజారావు, పప్పల రవికుమార్, తంబి, తదితరులు మాగంటి నారాయణ ప్రసాద్ జన్మదిన వేడుకల్లో పాల్గొని మిల్లు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## ఆస్ట్రేలియన్ కాన్సులేట్‌తో ఇంధన మంత్రి గొట్టిపాటి భేటీ

### పునరుత్పాదక విద్యుత్‌లో నైపుణ్యాభివృద్ధికి నూతన దిశ



**తాడేపల్లి, జూన్ 3 (నవభూమి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆస్ట్రేలియన్ కాన్సులేట్ ప్రతినిధులతో కీలక భేటీ నిర్వహించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో పునరుత్పాదక విద్యుత్ రంగ అభివృద్ధిపై ముఖ్య చర్చలు జరగాయి. ఈ భేటీలో ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సిలైజకి, డిప్యూటీ జనరల్ డేవిడ్ ఈగిల్టన్ పాల్గొన్నారు. వారు పునరుత్పాదక ఇంధన రంగంలో నైపుణ్యాభివృద్ధికి ఉన్న అవకాశాలను సూచించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపారు. మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సోలార్ విద్యుత్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఆస్ట్రేలియన్ కాన్సులేట్ ప్రతినిధులు కూడా రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి తమ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మహిళలు, గిరిజన యువతకు శిక్షణ కల్పించే ఉమ్మడి కార్యాచరణ రూపొందించేందుకు సిద్ధత చూపారు. అంతేకాక, గిరిజన ప్రాంతాల్లోని విశ్వవిద్యాలయాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుగా ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ భేటీ ద్వారా పునరుత్పాదక విద్యుత్ రంగంలో భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు మరింత బలోపేతం కావచ్చునన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

## రేషన్ దుకాణాన్ని తనిఖీలు చేసిన ఆర్డీఓపి గ్లోరియా



**బాపట్ల–నవభూమి :**కర్లపాలెం పాలకేంద్రం వద్ద ఉన్న రేషన్ దుకాణంను తనిఖీ చేసి కార్డుదారులకు రేషన్ పంపిణీ చేస్తున్న ఆర్డీఓ పి గ్లోరియా పంపిణీ చేశారు . ఆర్డీవో వెంట తహసిల్దార్ సుందరమ్మ, ఎంపీడీఓ అద్దూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు .

## గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### అద్దంకి సీఐ హెచ్చరిక



**అద్దంకి, జూన్ 3 (నవభూమి)** గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటం ద్వారా యువత తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని అద్దంకి సీఐ సుబ్బరాజు హెచ్చరించారు. మంగళవారం అద్దంకి బస్టాండ్ సెంటర్లో జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ప్రజలకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే హానుల గురించి వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఇటీవల యువత గంజాయి మత్తుకు బానిసలవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిత్యం గమనిస్తూ, ఎలాంటి మార్పులు కనిపించిన వెంటనే స్పందించాలని సూచించారు. మత్తు పదార్థాలను వినియోగిస్తున్న లేదా రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి సమాచారం తెలిసిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్ 1072కి ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను సీఐ సుబ్బరాజు ఆవిష్కరించారు. సాధారణ ప్రజలు, ముఖ్యంగా యువత, మత్తు పదార్థాల వైపు అడుగులు వేయకుండా బాధ్యతాయుతంగా జీవించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని సీఐ పేర్కొన్నారు.

## సమష్టి కృషితో పార్టీను మరింత బలోపేతం చేద్దాం

### వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, జూన్ 3 నవభూమి** :వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, అందరూ సమిష్టిగా పని చేసి పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వాసాగిరి నాగ్ రాయల్ వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. అదేవిధంగా రేపు జరుగనున్న 'వెన్నుపోటు దినం' కు పెద్దఎత్తున యువత హాజరు కావాలని పిలుపునిచ్చారు.

### కొత్తగొల్లపాలెం, చిన్నగంజాం మండలం

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల–నవభూమి :** కొత్తగొల్లపాలెం, చిన్నగంజాం మండలం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ ఒకటవ తేదీన నిర్వహించిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాబడిన చిన్నగంజాం మండలంలోని కొత్తగొల్లపాలెం గ్రామం నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులకు ఆదేశించారు. ఆ గ్రామంలో ప్రజలు కోరిన సదుపాయాల గురించి వాటి పురోగతిపై ఆయన అధికారులను ఆరా తీశారు. గృహ నిర్మాణాల కొరకు 42 మంది, ఇళ్ల స్థలాల కొరకు 13 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి పొజిషన్,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేయడమైనదని చిన్నగంజాం తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడమైనదని గృహ నిర్మాణ సంస్థ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 17 మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని వాటిలో 2 పూర్తి చేయడమైనదని, మిగిలిన పనులు జరుగుచున్నాయని,304 ట్యాప్ కనెక్షన్లను జలజీవన్ మిషన్ పథకం ద్వారా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడమైనదని, గ్రామంలో 131 సోక్ పిట్స్ మంజూరైనాయని,ఆ పనులన్నీ జరుగుతున్నాయని ఆర్ డబ్ల్యు ఎస్.ఈ కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 4.48 కిలోమీటర్ల అంతర్గత సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు కొరకు నిధులు మంజూరైనాయని, ఈ పనులను త్వరలో ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ ఎస్.ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో ఆరు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకి 25 కోట్లు ఖర్చు అవుతుందని వీటికి సంబంధించి ప్రతిపాదనలు సమర్పించడమైనదని ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ కలెక్టర్ కు వివరించారు. 5 కుటుంబాలు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్నారని వాటికి సంబంధించి మంజూరుకు చర్యలు తీసుకోవడమైనదని పౌర సరఫల అధికారి కలెక్టర్ కు వివరించారు. బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవన పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి అవుతాయని సర్వ శిక్ష అభియాన్ అధికారి కలెక్టర్ కు వివరించారు. కొత్త గొల్లపాలెం అభివృద్ధి పనులను అధికారులందరూ చిత్తశుద్ధితో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్.ఈ అనంతరాజు, పిడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఏపీ సీపీడీసీఎల్ ఈఈ మల్లిఖార్జున రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్,సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దెబోరా, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్, వీక్షణ సమావేశం ద్వారా సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో రాజీ ఉండరాదు

◆ ఎక్కడ లోపదోషాలు లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

◆ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించడం చేయాలి.. పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం చేయరాదు..






**అనంతపురం, జూన్ 03 నవభూమి :**పెన్షన్ల పంపిణీలో ఎలాంటి రాజీ ఉండరాదని, సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పెన్షన్ల పంపిణీలో ఫీడ్ బ్యాక్ పై వెనుకబడిన మండలాల సచివాలయ ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ విషయమై సచివాలయ ఉద్యోగులు మనస్సాక్షితో సరైన విధంగా పని చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సమయంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించి రియాలిటీ చెక్ చేస్తామని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఖచ్చితంగా అందించడం చేయాలని, ఎవరైనా చెట్టు కింద ఇస్తే చర్యలు తీసుకుంటామని, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం ఉండరాదని, సిబ్బంది ప్రవర్తన బాగుండాలని, లబ్ధిదారులకు నమస్కారం చేయాలని, ప్రభుత్వం మెసేజ్ ని వినిపించాలని, ఇందులో నిర్లక్ష్యం వహించరాదన్నారు. గ్రామస్థాయి అధికారులు చేసే పనులను చక్కగా చేసేలా డిఆర్డిఏ పిడి, డిపిఓలు దృష్టి పెట్టాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించడం, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం చేయరాదు, సిబ్బంది ప్రవర్తన బాగుండాలి అనే అంశాలను అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే దిశానిర్దేశాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. వచ్చేనెల ఒకటో తేదీ ఇచ్చే పెన్షన్లను తాను తనిఖీ చేస్తానని, అలాంటి సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, డీఆర్డీఏ పీడిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో సరైన విధంగా పని చేస్తే ఎలాంటి చర్యలు ఉండవని, ఎలాంటి రాజీ లేకుండా బాగా పనిచేయాలని ఆదేశించారు.లిఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలి

◆ చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ వేగంగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జూన్ 03 : నవభూమి :**అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, హౌసింగ్, ఎన్ఆర్ఈజీఎస్, వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, మండల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలాల వారిగా యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేపట్టాలని, యోగా ట్రైనర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలని, గ్రామస్థాయిలో కాంపిటీషన్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే నాలుగు రోజులకు సంబంధించి కాంపిటీషన్స్ షెడ్యూల్ తయారు చేయాలని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు షెడ్యూల్ ప్రకారం మండల స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు. ఆయా మండలాల్లో గ్రామస్థాయి కాంపిటీషన్స్ ఎక్కడ బాగా చేయలేదో దృష్టి పెట్టి వాటిని పూర్తిచేయాలని, యోగా ట్రైనర్స్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు కాంపిటీషన్స్ ని తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ఇప్పటివరకు జిల్లాలో 51 శాతం పూర్తి అయిందని, సరుకుల పంపిణీని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని కంబదూరు మండలంలో 32.93 శాతం మాత్రమే సరకుల పంపిణీ పూర్తయిందని, వెనుకబడిన మండలాలలో అత్యవసరాల పంపిణీలో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 182 షాపులలో ఎలాంటి లావాదేవీలు జరగలేదని, మండల తహసిల్దార్లు, సీఎస్డీటీలు తనిఖీ చేసి వాటిలో లావాదేవీలు జరిగేలా చూడాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అని, అన్ని చౌక దుకాణాలకు వెంటనే సరుకులు వెళ్లాలని, ప్రతినెలా ఒకటో తేదీ నాటికి ప్రతి చౌక దుకాణాలకు సరుకులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి గంటకొకసారి నివేదిక అందించాలని ఆదేశించారు. హౌసింగ్ పరిధిలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద వ్యక్తిగత సోక్ పిట్లు పూర్తి చేయడంపై శ్రద్ధ వహించాలని, డైలీ లేబర్ టర్నవుట్ మరింత పెంచాలన్నారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కింద 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో 2,354 ఫారంపాండ్లు పూర్తి చేయడం జరగగా, వాటి పరిధిలో 37 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థలలో 100 మొక్కలు చొప్పున నాటేలా చూడాలని, ప్రతి మండలంలో 5,000 మొక్కలు నాటేలా కార్యచరణ ప్రణాళిక ఉండాలన్నారు. ప్లాంటేషన్ ముఖ్యమైన కార్యక్రమమని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, జడ్పీ సీఈఓ రామసుబ్బయ్య, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఆర్డిఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.భాస్కర్, డా.లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.




# పలమనేరు ఎలిఫెంట్ క్యాంపునకు జయంత్, వినాయక్

**రామకుప్పం–నవభూమి :** రామకుప్పం మండలం ననియాల కౌండిన్య ఎలిఫెంట్ క్యాంపులోని కుంకీలు (శిక్షణ పొందిన ఏనుగులు) జయంత్, వినాయక్‌లను ఆదివారం పలమనేరు ఎలిఫెంట్ క్యాంపునకు తరలించారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లోని అటవీ సమీప పొలాలు, జనావాసాలపై గజదాడుల పరంపర కొనసాగుతుండటంతో కుంకీల సహకారంతో అడవి ఏనుగులను అడవులకే పరిమిత చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పలమనేరులో ఎలిఫెంట్ క్యాంపు ఏర్పాటు చేసింది. ఇటీవల కర్ణాటక రాష్ట్రం నుంచి నాలుగు కుంకీలను ప్రభుత్వం పలమనేరు క్యాంపునకు తీసుకువచ్చింది. వాటికి అదనపు శిక్షణ ఇవ్వాలని అటవీశాఖ నిర్ణయించింది. దీనికోసం ననియాలలో ఇచ్చిన శిక్షణలో ఆరితేరిన కుంకీలు జయంత్, వినాయక్‌లను ఆదివారం పలమనేరుకు తరలించారు. కుంకీలతో పాటు నలుగురు మావటీలు అక్కడి నాలుగు కుంకీలకు మరింత శిక్షణ ఇస్తారని అటవీ అధికారులు తెలిపారు.



## అయ్యప్ప స్వామి దేవాలయాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**అనంత పురం జూన్ 03 నవభూమి** :పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని గోకులం పదో వార్డులో దుర్గమ్మ దేవాలయం ఎదురుగా ఆది పూజ్యుడు విఘ్నహర్త వినాయక స్వామి, అన్ని దోషాలను హరింపజేసే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, కలియుగంలో ధర్మం నాలుగు పాదాలపై నిలబెట్టేందుకు అవతరించిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, విగ్రహాల ప్రతిష్టకు నేడు 11 గంటలకు ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయాన్ని ప్రారంభించనున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,

## దివ్యాంగులు ఇంటి వద్దకే నిత్యావసర సరుకుల పంపిణీ



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పట్టణం లో 1 వార్డులో బేతని కాలిని వద్ద గల దివ్యంగుల ఇంటికి వెళ్లి నిత్యవసర వస్తువులు ఆర్డీఓ పి . గ్లోరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షలీమా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఫణి కుమార్ పాల్గొన్నారు .

## భారతీయ భాషలపై అవగాహన పెంపుతో ఉచిత వేసవి శిబిరం

### ప్రిన్సిపల్ వి. మృదుల



**సూర్యలంక, జూన్ 3 (నవభూమి)** భారతీయ భాషలు మరియు సంస్కృతిపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు బాపట్ల మండలం సూర్యలంకలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని జూన్ 2 నుంచి జూన్ 8, 2025 వరకు నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వి. మృదుల తెలిపారు. ఈ సందర్భంగా శిబిరాన్ని పరిశీలించిన ప్రిన్సిపాల్ వి. మృదుల మాట్లాడుతూ, "భారతీయ సంస్కృతి అనేది గొప్పదైనది. అందుకు మూలమైన భాషలను ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అవసరం ఉంది," అని అన్నారు. ప్రస్తుతం ఈ శిబిరంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు ఉచితంగా తమిళ భాషను బోధిస్తున్నామని, భవిష్యత్తులో ఇతర భారతీయ భాషలపై కూడా శిక్షణ ఇవ్వనున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ తరగతుల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతులు, భాషల వైవిధ్యం గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ శిబిరం విద్యార్థులకు భాషా పటిమ పెరిగే అవకాశాన్ని కల్పించడంతోపాటు, వారి సామాజిక, సాంస్కృతిక అవగాహన పెంపొందించడంలో సహాయపడనుంది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం, వారు చూపుతున్న ఉత్సాహం భవిష్యత్తులో మరిన్ని ఇటువంటి శిబిరాల నిర్వహణకు ప్రోత్సాహాన్నిస్తోందని ప్రిన్సిపాల్ మృదుల అభిప్రాయపడ్డారు.

## నేడు విద్య సరఫరాకు అంతరాయం

**బాపట్ల – నవభూమి :** పట్టణంలో 11 కెవి ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ ల మరమ్మత్తులు కారణంగా పట్టణంలోని వివేకానంద కాలనీ,దేవుడు మాన్యం, వెంకటాద్రి నగర్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాపట్ల టౌన్ విద్యుత్ శాఖ ఏఈ ఈ బి సాయి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజల గమనించి సహకరించ వలసిందిగా ఆయన కోరారు.

## డీసీఎంఎస్‌ను అభివృద్ధి చేస్తా

**ఒంగోలు–నవభూమి** :జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తానని శ్యామల కాశిరెడ్డి తెలిపారు. డీసీఎంఎస్ పర్సన్ ఇన్‌చార్జి కమిటీ చైర్మన్‌గా ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డీసీఎంఎస్ చైర్మన్‌గా తన నియామకానికి ముఖ్యకారకులైన కనిగిరి, ఒంగోలు ఎమ్మెల్యేలు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, దామచర్ల జనార్దన్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఇతర ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కార్యాలయంలోని తన చాంబర్‌లో పూజలు చేశారు. అనంతరం కాశిరెడ్డిని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తీసుకెళ్లి సీటులో కూర్చోబెట్టారు. తర్వాత ఆయనతో జిల్లా సహకారాధికారి(డీసీవో) ఎన్.ఇందిరాదేవి సంతకం చేయించారు. కనిగిరి నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు బొకేలు, శాలువలతో కాశిరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బిజినెస్ మేనేజర్ రామచంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ కేబినెట్ భేటీ.. ఎప్పుడంటే?



**అమరావతి,-నవభూమి :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. బుధవారం ఉదయం 11. 00 గంటలకు వెలగపూడిలోని సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ భేటీలో రాజధాని అమరావతి నిర్మాణంపై చర్చించనున్నారు. అలాగే అమరావతిలో నిర్మించే జీఏడీ టవర్ టెండర్లకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. ఇక హెచ్ఓడీ నాలుగు టవర్ల టెండర్లకు సైతం కేబినెట్ ఆమోదించనుందని తెలుస్తుంది.మరోవైపు రాజధాని అమరావతి ప్రాంతంలో రెండో దశలో 44 వేల ఎకరాల భూమి సేకరించే అంశాన్ని సైతం ఈ సమావేశంలో చర్చించి.. ఆమోదించే అవకాశమున్నట్లు సమాచారం. అలాగే అమరావతిలో 5 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి కేబినెట్ అమోదం తెలపనుంది.2,500 ఎకరాల్లో అంతర్జాతీయ స్పోర్ట్స్ కాంపెక్స్, మరో 2,500 ఎకరాల్లో స్మార్ట్ ఇండస్ట్రీ హబ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి ఆమోదం తెలపనుంది. ఇక తల్లికి వందనంపై కేబినెట్లో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా కూటమి సర్కార్ ఏడాది పాలనపై ప్రత్యేక చర్చ జరగనుంది. జూన్ 21వ తేదీన వైజాగ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా డేపై చర్చించనున్నారు.జూన్ 5వ తేదీన జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంపై చర్చించనున్నారు. ఇంకోవైపు 48వ సీఆర్డీఏ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో రాజధాని అమరావతికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే.

## నేడు అనంతపురం-బెంగళూరు రైలు ప్రారంభోత్సవం



**అనంతపురం, జూన్ 03 : నవభూమి :**అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం %-% బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ రైలు సేవ ఆమోదం మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది. ఈ నూతన రైలు సేవను రేపటి నుండి అనగా జూన్ 4, 2025 (బుధవారం) న మధ్యాహ్నం 1:30 గంటలకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది.ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, వి. సొమ్మన్నకి, అలాగే దక్షిణ మధ్య దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడనుందని ఎంపీ తెలిపారు. ఈ మెము రైలు ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కేవలం 50 రూపాయల టికెట్ ధర తో బెంగుళూరుకు చేరుకోవచ్చు. చిరు ఉద్యోగులకి, ఉద్యోగ అన్వేషణలో వున్న నిరుద్యోగులకు, వ్యాధి గ్రస్తులు మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని ఆసుపత్రికి వెళ్లి రావటానికి ఈ రైలు ఎంతో సౌకర్యంగా వుంటుంది.

## జీవ రసాయన ఎరువులతో భూమి ఆరోగ్యం పదిలం

**ఊటకూరు వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డా. భాగవత ప్రియ**



**కాశినాయన జూన్ 03 ( నవభూమి):**కాశినాయన మండలం సావిశెట్టిపల్లె, వరికుంట్లలో మంగళవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊటుకూరు వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డా. భాగవతప్రియ మాట్లాడారు. జీవ రసాయన ఎరువుల వాడకాన్ని క్రమం తప్పకుండా వినియోగించాలన్నారు. చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఏడిఏ మురళీధర్ రెడ్డి, హెచ్. ఓ శ్రీనివాసులురెడ్డి, మండల వ్యవసాయ అధికారి జయలక్ష్మి, సర్పంచ్ సగిలి ప్రసాద్ వి.ఏ.ఏ శశికళ రైతులు పాల్గొన్నారు..

## తెలుగు దేశం ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉంది



**బాపట్ల-నవభూమి :** తెలుగు దేశం ప్రభుత్వం ప్రజలకి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందని,రాష్ట్ర ప్రజల సహకారం తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిందని జిల్లా తెదేపా అధ్యక్షుడు బావుడ ఛైర్మెన్ సలగల రాజశేఖర్ అన్నారు.తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయినా సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలోనే తల్లికి వందనం ఇస్తామని ఆగస్టు నెలలో ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండ్లరు ఇస్తున్నామని రాష్ట్రంలో 20వేలకిలో మీటర్ల రహదారులు మరమత్తులు చేశామన్నారు.మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేలు భృతి అందించరాన్నారు.?చెత్త పన్ను రద్దు చేసి రూ.1470 కోట్లు గత ప్రభుత్వంలో రైతులకు ఇవ్వక పోతే తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు నగదు చెల్లించడం జరిగిందన్నారు.సంక్షేమ పథకాలను ప్రజల అందిస్తూ మంచి ప్రభుత్వంగా గుర్తింపు వస్తుందన్నారు.కుల, మతల మధ్య వివాదాలు సృష్టించడంతో పాటు రాష్ట్రంలో రౌడీలను ప్రోత్సహిస్తూ రౌడీల కు అండగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిలుస్తున్నారని అబద్ధాలతో వైసిపి నాయకులు నడుస్తున్నారు మరల వైసిపి అధికారంలోకి రావడం కుదరదని?వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మర్చిపోలేదన్నారు.

# సాగర్ కాలువల మరమ్మతులకు మోక్షం



**ఒంగోలు-నవభూమి :** ఒంగోలు బ్రాంచ్ కాలువ కట్టలు అనేకచోట్ల కోసుకుపోయాయి. కొన్నిచోట్ల లైనింగ్ కూడా దెబ్బతింది. కాలువలకు నిండుగా నీరు విడుదల చేస్తే తెగిపోయే పరిస్థితి ఉంది. కట్టలపై చిల్లచెట్లు దట్టంగా పెరిగి రాకపోకలకు కూడా ఇబ్బందిగా మారింది. మేజర్లు, మైనర్ల రూపురేఖలు కూడా మారిపోయాయి. తూర్పువీరాయపాలెం మేజర్‌లో చిల్లచెట్లు దట్టంగా మొలిచాయి. అనేకచోట్ల కట్ట బలహీనపడింది.దర్శి, ఒంగోలు బ్రాంచ్ కాలువల పరిధిలోని మేజర్లు, మైనర్లు గత ఐదేళ్లలో కనీస మరమ్మతులకు నోచుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఏడాది సాగర్ జలాలు విడుదల చేసేలోపు పనులు పూర్తయ్యే అవకాశం ఉండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.సాగర్ జలాలు పారేందుకు ఆటంకాలు తొలగనున్నాయి. కాలువల బాగుకు రంగం సిద్ధమైంది. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వకాలంలో కనీస మరమ్మతులకు కూడా నోచుకోక చిల్లచెట్లు, తూటుకాడతో నిండిపోయిన కాలువలపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రవాహానికి అవరోధం లేకుండా చేసి ఎగువ నుంచి వచ్చే నీరు పొలాలకు చేరేలా చర్యలు చేపట్టింది. ఇందుకోసం అత్యవసర పనుల పేరుతో తాజాగా ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్నిరకాల కాలువల మరమ్మతులకు రూ.8.70 కోట్లు మంజూరు చేసింది. రూ.2లక్షల నుంచి రూ.10 లక్షల విలువైన మొత్తం 232 పనులు చేయించనుంది.ఉమ్మడి జిల్లాలో ప్రధాన సాగు, తాగునీటి వనరు సాగర్ కాలువలే. 2014-19 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వం ఒకవైపు ప్రపంచ బ్యాంకు నిధులు, మరోవైపు రాష్ట్రప్రభుత్వం ద్వారా నిధులు ఇచ్చి భారీగా కాలువలను ఆధునికీకరించింది. అనంతరం అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం కాలువల నిర్వహణను గాలికొదిలేసింది. కనీస మరమ్మతుల గురించి కూడా పట్టించుకోలేదు. దీంతో ప్రధాన.. మేజర్, మైనర్ కాలువలు అన్న తేడా లేకుండా అన్నింటిలోనూ చిల్లచెట్లు, తూటుకాడ భారీగా పెరిగిపోయింది. అనేకచోట్ల కట్టలు బలహీన పడ్డాయి. డ్రాపులు, షట్టర్లు ధ్వంసమై నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక ఈ అవస్థలను గుర్తించి అత్యవసర పనులను చేపట్టింది. అయితే వ్యవసాయ సీజన్, కాలువల్లో నీటి సరఫరాతో అన్ని పనులు చేపట్టేందుకు వీలు కాలేదు. దీంతో వచ్చే సీజన్‌కు సాగర్ కాలువలకు నీరు వచ్చేలోపు అలాంటి పనులు చేపట్టి పూర్తిచేయాలని నిర్ణయించింది. అందుకోసం అత్యవసరంగా చేయాల్సిన పనులను నివేదించాలని ఏప్రిల్‌లో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు జిల్లాల అధికారులను ఆదేశించారు.చీమకుర్తి డివిజన్‌కు ఎక్కువఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాస్థాయి అధికారులు ప్రతిపాదనలను తయారు చేసి పంపారు. వాటిని పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.374 కోట్ల విలువైన పనులను మంజూరు చేశారు. అందులో ఒంగోలు కేంద్రంగా ఉన్న ఎన్ఎస్పీ సర్కిల్ పరిధిలోని ఉమ్మడి జిల్లాలో ఉన్న సాగర్ కాలువల్లో అత్యవసర పనులకు రూ.8.70 కోట్లు మంజూరయ్యాయి. గతంలో ఈ తరహా పనులు స్వల్పంగా మాత్రమే జరిగిన చీమకుర్తి డివిజన్‌లోని సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి నియోజకవర్గాల్లో కాలువల మరమ్మతులకు రూ.5.12 కోట్లు కేటాయించారు. ఆ నిధులతో 87 పనులు చేపట్టనున్నారు. అలాగే దర్శి డివిజన్‌లో పరిధిలో 37 పనులకు రూ.1.08 కోట్లు మంజూరయ్యాయి. ఆ డివిజన్‌లో గత ఏడాది దాదాపు రూ.3.50 కోట్లతో పనులు మంజూరు చేసి ఉండటంతో ఈసారి కొంత తగ్గించారు.తక్షణం పనులు చేపట్టాలి.ఒంగోలు సర్కిల్ పరిధిలో బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకి డివిజన్‌లోని అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లో 78 పనులకు రూ.2.58 కోట్లు మంజూరు చేశారు. తక్షణం ఈ పనులను చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. తాజా ప్రభుత్వం వచ్చాక సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించిన నేపథ్యంలో ప్రస్తుతం మంజూరు చేసిన పనులను వాటి ద్వారానే చేయించాలని అధికారులను ఆదేశించింది. గతంలో రూ.5లక్షల పనుల వరకే నామినేషన్ పద్ధతిపై చేసే అవకాశం ఉండగా, దానిని ప్రస్తుతం రూ.10 లక్షలకు పెంచింది. ప్రతిపాదించిన పనులన్నీ రూ.10లక్షలలోపే ఉండటంతో సాగునీటి సంఘాల నుంచి తీర్మానాలను తీసుకొని వారికి అధికారులు పనులు ఇచ్చే అవకాశం ఏర్పడింది. తద్వారా తక్షణం ఆ పనులు చేపట్టి కాలువల్లో నీరు వచ్చేలోపుగా పూర్తి చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. కాగా ఎక్కడైనా సంఘాలు ఈ పనులను చేపట్టేందుకు ముందుకు రాకపోతే స్వల్పకాలిక టెండర్లు పిలిచి చేయించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది.

# ఆర్థిక సంఘం నిధులకు గ్రహణం



**రణస్థలం-నవభూమి:**రణస్థలం మండలం రావాడ పంచాయతీలో రావాడ ఎస్సీ కాలనీ, ఉప్పివలస ఉన్నాయి. వల్లభరావుపేట పంచాయతీలో వెంకట్రావుపేట ఉంది. గతంలో ఉప్పివలస, వెంకట్రావుపేటను ఒక పంచాయతీగా చేయాలని భావించారు. మిగతావాటిని వేర్వేరు పంచాయతీలుగా విభజించాలనుకున్నారు. కానీ రావాడ పంచాయతీలో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో రావాడ, వల్లభరావుపేట పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. ఫలితంగా దాదాపు ఐదు గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి లేకుండా పోయింది.లావేరు మండలంలో బెజ్జిపురం అతిపెద్ద పంచాయతీ. దీని పరిధిలో బొంతుపేట, బోరపేట, శిగిరికొత్తపల్లి గ్రామాలున్నాయి. గతంలో శిగిరికొత్తపల్లి కేంద్రంగా మరికొన్ని గ్రామాలు కలిపి పంచాయతీని ఏర్పాటు చేయాలని భావించారు. కానీ అభ్యంతరాలతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో ఎన్నికలు కూడా నిలిచిపోయాయి. ఈ గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. పారిశుధ్య లోపం, తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి.లావేరు మండలం తామాడ పంచాయతీ పరిధిలో ఆరు గ్రామాలున్నాయి. తామాడ ఒక్కటే ఒక్క పంచాయతీగా.. కొత్త రౌతుపేట, పాత రౌతుపేట, రాయినింగిరిపేట, నడుపూరుపేట, సూర్యనారాయణపురం గ్రామాలను కలిపి కొత్తగా పంచాయతీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కానీ అప్పట్లో ఏకాభిప్రాయం కుదరలేదు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా కొందరు న్యాయస్థానానికి వెళ్లడంతో పంచాయతీ విభజన జరగకుండా స్టే వచ్చింది. దీంతో ఎన్నికలు జరగలేదు. ఆయా గ్రామాలను పట్టించుకునేవారు లేకపోయారు.ఇలా.. జిల్లాలో పదుల సంఖ్యలో పంచాయతీలకు అప్పట్లో ఎన్నికలు జరగలేదు. జిల్లాలో 912 పంచాయతీలు ఉన్నాయి. వాటికి పాలకవర్గాలు ఉన్నాయి. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన నిధులన్నీ వాటికి సర్దుబాటు అవుతున్నాయి. కానీ 2021లో వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం చాలా గ్రామాలకు శాపంగా మారింది. ఉమ్మడి జిల్లాలో ఎన్నికలు జరగడంతో జిల్లావ్యాప్తంగా కొత్తగా 95 పంచాయతీలను ఏర్పాటు చేశారు. ఉన్న పంచాయతీల పరిధిలో గ్రామాలను విడగొట్టి కొత్తగా పంచాయతీలు ఏర్పాటు చేయాలని భావించారు. కానీ ఎక్కడికక్కడే స్థానికుల అభ్యంతరాలతో 25 పంచాయతీల్లో ఎన్నికలు జరగలేదు. ఆయా పంచాయతీల్లో ఉన్న దాదాపు 100 గ్రామాలు ప్రత్యేకాధికారి పాలనలో సాగుతున్నాయి. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం పంచాయతీ ఏర్పాటులో తలెత్తిన సమస్యలు పరిష్కరించలేదు. అటు పాలకవర్గాలు లేకపోవడంతో కనీసం పారిశుధ్య పనులు చేపట్టిన వారు కూడా లేకుండా పోతున్నారు. గ్రామాల్లో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియడం లేదు. ముఖ్యంగా గ్రామాల్లో మౌలిక వసతులకుగాను అందించే ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి.ఆ మండలాల్లో అధికం..జిల్లాలో ప్రధానంగా రణస్థలం, లావేరు, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, బూర్జ, పోలాకి, కోటబొమ్మాళి, హిరమండలం తదితర మండలాల్లోనే ఎక్కువగా పంచాయతీలకు ఎన్నికలు జరగలేదు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంఘం నిధులను వేరే మార్గాలకు మళ్లించేవారు. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తున్నాయి. కానీ పాలకవర్గాలకు ఉన్న స్థానిక సంస్థలకు మాత్రమే కేటాయిస్తున్నారు. ఎన్నికలకు జరగని పంచాయతీలకు మొండిచేయి చూపడంతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. కనీసం పారిశుధ్య పనులు చేపట్టేందుకు కూడా వీల్లేకుండా పోతోంది. ప్రత్యేకాధికారులుగా మండలస్థాయి అధికారులను నియమించడంతో వారు గ్రామాల వైపు తొంగి చూడడం లేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజల బాధలు వర్ణనాతీతం. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఈ పంచాయతీలపై దృష్టిపెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.పాలకవర్గాలు ఉంటేనే నిధులు..గత ప్రభుత్వం కొత్త పంచాయతీల ఏర్పాటుకు ప్రయత్నించింది. కానీ ఎక్కడికక్కడే అభ్యంతరాలు, కోర్టు కేసులు ఉండడంతో ఎన్నికలు నిర్వహించలేదు. అందుకే అక్కడ ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోంది. పాలకవర్గాలు ఉన్న స్థానిక సంస్థలకే ఆర్థిక సంఘం నిధులు జమ అవుతున్నాయి. ఈ విషయం ప్రభుత్వ పరిధిలో ఉంది. ఉన్నతస్థాయిలో నిర్ణయం తీసుకోవాలి.మండలంలోనే మా పంచాయతీ అతి పెద్దది. కానీ అప్పట్లో ఎన్నికలు నిర్వహించలేదు. అది మా పాలిట శాపంగా మారింది. కనీసం న్యాయ చిక్కుముడులు అధిగమించే ప్రయత్నం కూడా చేయలేదు. దాని ఫలితం ప్రజలు అనుభవిస్తున్నారు. పారిశుధ్య పనులు లేవు. కనీసం సమస్య చెప్పుకునేందుకు ప్రతినిధి లేకపోవడం ఘోరం.మా పాలిట శాపం..గతంలో మా గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది. కానీ నాలుగేళ్లుగా ఎటువంటి అభివృద్ధి లేకుండా పోయింది. పంచాయతీ ఎన్నికలు జరగకపోవమే కారణం. రావాడ పంచాయతీ నుంచి ఉప్పువలస గ్రామాన్ని విడిదీసే ప్రయత్నం చేశారు. ఉప్పువలస రావాడ పంచాయతీలో ఉంచి పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి. పాలకవర్గం లేకపోవడం మా పాలిట శాపంగా మారింది.ఎన్నికలు నిర్వహించాలి.కేసులు తొలగించి జిల్లాలోని 25 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలి. ఆయా పంచాయతీలపై ఉన్న కేసుల కారణంగా స్టాంప్ డ్యూటీ, ఇతరత్రా నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీలను అభివృద్ధి చేయాలి.

## అంతర్వేది బీచ్‌లో మూడువేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం






**అమలాపురం. జూన్3.( నవభూమి ప్రతినిధి) :**ప్రతిరోజూ యోగా చేయటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ ఈ నిశాంతి పేర్కొన్నారు యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం. అంతర్వేదిలోని మూడు వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిశాంతి తో పాటు స్థానిక శాసనసభ్యులు దేవ వరప్రసాద్ ఆర్డీవో మాధవి తదితరులు పాల్గొని ప్రజలతో పాటు యోగాసనాలు వేశారు. ప్రజలు మైదానంలో ఆసనాలు వేసేందుకు వీలుగా పచ్చని తివాసీలను ఏర్పాటు చేశారు. ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ఫోటో కాల్ ప్రకారం వారి చే యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాటు చేసి వారికి అల్పాహారం సాగునీరు అందించారు కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ . మాట్లాడుతూ యోగా చేయటం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెసి యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్ చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆరోజున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో భారత ప్రధాన మంత్రి పాల్గొంటారని అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాటు చేస్తుందని అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల మంచి ఆరోగ్యం పొందాలని ని అన్నారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ డెక్కర్ మెట్రో రైలు



**విశాఖపట్నం- నవభూమి:**విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి కీలకమైన అడుగుపడింది. ఇంతవరకూ దీనికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారుకాలేదు. గతంలో నిర్ణయించిన ప్రకారం కాకుండా కొత్తగా ఈ ప్రభుత్వం ఆలోచన చేయడంతో దానికి తగ్గట్టు డీపీఆర్ రూపొందించాల్సి వచ్చింది. ఈ బాధ్యతను సికింద్రాబాద్‌కు చెందిన బార్సిల్ కంపెనీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. విశాఖ నగర ప్రజలకు ఉన్న అనుమానాలకు ఈ నిర్ణయం ద్వారా కొంత స్పష్టత వచ్చింది. విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టులో డబుల్ డెక్కర్ రైలుతో పాటు నాలుగు వరుసల ఫ్లైఓవర్ల నిర్మాణానికి అనువుగా డీపీఆర్ తయారుచేయాలని ప్రభుత్వం బార్సిల్ సంస్థను ఆదేశించింది. విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. నగరంలో సుమారు 11 ఫ్లైఓవర్ల నిర్మాణానికి జాతీయ రహదారుల సంస్థ ఇంతకు ముందే డీపీఆర్ తయారుచేసి కేంద్రం నుంచి అనుమతి తీసుకుంది. అయితే నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉన్నందున ఫ్లైఓవర్లు నిర్మిస్తే అనుసంధానం చేయడం కష్టమవుతుందని, అందువల్ల రెండింటినీ సమన్వయం చేస్తూ డిజైన్ తయారుచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. భోగాపురం విమానాశ్రయం వచ్చే జూన్ నాటికి పూర్తవుతుందని భావిస్తున్న నేపథ్యంలో విశాఖ నుంచి అక్కడకు వెళ్లడానికి అనువుగా ట్రాఫిక్‌ను సరిదిద్దాల్సి ఉంది. ఇందుకు ఫ్లైఓవర్లు చాలా అవసరం. అయితే ముందు వాటిని కాకుండా బీచ్‌రోడ్డును, జాతీయ రహదారిని కనెక్ట్ చేస్తూ వీఎంఆర్‌డీఏ ద్వారా మాస్టర్ ప్లాన్ రహదారులు అభివృద్ధి చేస్తున్నారు. అవి అందుబాటులోకి వచ్చినా సరే ఫ్లైఓవర్ల అవసరం ఉందని జిల్లా నాయకులు ఇటీవల గట్టిగా కోరిన నేపథ్యంలో ప్రభుత్వం మెట్రోతో పాటే నాలుగు వరుసల ఫ్లైఓవర్లు నిర్మాణానికి డిజైన్ రూపొందించాల్సిందిగా కోరడం గమనార్హం. అయితే సిటీ మధ్యలో స్తంభాలు వేసి మెట్రో రైలు నడపడం వరకు బాగానే ఉంటుంది కానీ అదే స్తంభాలపై నాలుగు వరుసల ఫ్లైఓవర్లు నిర్మించాలంటే ఎక్కువ స్థలం అవసరమవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈ డీపీఆర్‌కు ప్రభుత్వం రూ.47.17 లక్షల బడ్జెట్ కేటాయించింది.

# నిర్మించిన రెండేళ్లకే మూలనపడిన ఎత్తిపోతల పథకం



**పాలకోడేరు-నవభూమి :** దాహార్తి తీర్చేది.. పంటలు ఇచ్చేది నీరే. రైతులకు నీరందిం చేందుకు రూ.14.7 కోట్లతో నీటిపారుదల సంస్థ ద్వారా నిర్మించిన మైప ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా పడి ఉంది. సుమారు ఆరు గ్రామాల్లో 3,100 ఎకరాలకు సాగు నీరందిం చేందుకు 2013లో అప్పటి టీటీడీ చైర్మన్ కనుమూరి బాపిరాజు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పథకాన్ని పూర్తిచేసి వాడుకలోకి తీసుకువచ్చారు. పాలకోడేరు మండలం మైప, కోరుకొల్లు, గరగపర్రుతో పాటు యండగండి, అత్తిలి మండలంలోని స్కిన్నెరపురం, ఈడూరు గ్రామాలకు ఈ ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించడం లక్ష్యం. ఈ పథకం రైతులకు అంతంత మాత్రం ఉపయోగపడింది. తర్వాత రెండేళ్లకే ఎందుకూ పనికిరాకుండాపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యండగండి గ్రామం సమీపాన యనమదుర్రు డ్రెయిన్ నుంచి యండగండి, మైప, కోరుకొల్లు, స్కిన్నెరపురం, ఈడూరు వరకు సుమారు 7.5 కిలోమీటర్ల పంట పొలాల్లో నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. పైప్‌లైన్ ద్వారా పాలకోడేరు, అత్తిలి మండలాల్లో శివారు ప్రాంతాలకు సాగునీరు అందించేలా ఏర్పాట్లు చేశారు.ఉప్పునీటితో ఇబ్బందులురూ. 14.7 కోట్లతో ఏర్పాటుచేసిన ఈ ఎత్తిపోతల పథకం ద్వారా యనమదుర్రు డ్రెయిన్ నుంచి మూడు భారీ మోటార్లతో సాగునీరును తోడుతూ ఉండేవారు. యనమదుర్రులో ఉప్పునీరు రావడంతో తమ పంట పొలాలు నాశనమవుతున్నాయని అప్పట్లోనే రైతులు గగ్గోలు పెట్టారు. కొంత కాలం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు తోడినా రైతులకు అంతంత మాత్రంగానే ప్రయోజనం రావడంతో ఆసక్తి కనబర్చలేదు. కొన్ని రోజులకు ఇంజన్లు పాడవడంతోపాటు పైప్‌లైన్‌లో మరమ్మతులు చేయకపోవడం, మెయింటెనెన్స్ లేకపోవడం, స్టార్టర్స్ పాడవడంతో ఆ పథకం మూలనపడింది.నిర్మించారు... పట్టించుకోలేదుకాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ పథకాన్ని త్వరితగతిన ఏర్పాటు చేసినప్పటికీ నిర్వహణ గాలి కొదిలేశారు. ఇరిగేషన్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో కోట్ల రూపా యలతో నిర్మించిన పథకం వృథాగా పడి ఉంది. దీనికి తోడు వైసీపీ ప్రభుత్వ హయాంలో పంట కాలువలను తవ్వకపోవడం, వాటిపై శ్రద్ధ చూపకపోవడంతో రైతులకు సాగునీరందక నేటికీ నానా పాట్లు పడుతూనే ఉన్నారు. ఓవైపు కోట్లాది రూపాయలతో నిర్మించిన ఎత్తిపోతల పథకం మూలనపడగా, సాగు నీరందించే పంట కాలువలు సైతం పూడుకుపోవడంతో ఆయా ప్రాంత రైతులు సాగునీటి కోసం అల్లాడుతున్నారు. మూలనపడిన ఎత్తిపోతల పథకంపై ప్రభుత్వం దృష్టి పెట్టి ఆ పథకానికి మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు పుష్కలంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.నిర్వహణ లేదుఇరిగేషన్ నిధులు రూ. 14.7 కోట్లతో ఎత్తిపోతల పథకం నిర్మించారు. నిర్వహణ గాలికొదిలేయడంతో ఎందుకూ పనికిరాకుండాపోయింది. నిర్మించిన రెండేళ్లకే మూలనపడడం విచారకరం. రైతులకు ప్రయోజనం చేకూర్చాలని నిర్మించారు కాని, దానిని ఆచరణలో పెట్టడంలో మాత్రం మరిచారు. దీంతో రైతులమంతా చాలా ఇబ్బందులు పడ్డాం.గాదిరాజు శ్రీనివాసరాజు, కోరుకొల్లుమరమ్మతులు చేయలేదుఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరందించేందుకు చాలాకాలం నేనే మోటార్లను ఆపరేట్ చేశా. ఇంజన్లు, స్టార్టర్స్ పాడవడంతో వాటిని మరమ్మతులు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో ఇక వదిలేశాం. కాలువల ద్వారా వచ్చే నీటినే ఇంజిన్లు, కారెముల ద్వారా తోడుకుని పంటను సాగు చేసుకున్నాం. ఈ పథకాన్ని వాడుకలోకి తీసుకువస్తే రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.